తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
శుక్రవారం 9 మే 2025
పేజీలు : 08





# మిస్ వరల్డ్‌కు సర్వం సిద్ధం

## గచ్చిబౌలి స్టేడియంలో అన్ని ఏర్పాట్లు పూర్తి

- రేపటి నుంచి పోటీలు ప్రారంభం
- ఇప్పటిదాకా 109 మంది అందగత్తెల రాక
- సామాన్యులకూ పోటీలు చూసే అవకాశం
- హైదరాబాద్‌లో మిస్ వరల్డ్ 2025 పోటీలకు సన్నాహాలు పూర్తి

*నగర సాంస్కృతిక వైభవం, చారిత్రక ప్రాముఖ్యతను ప్రపంచానికి చాటిచెప్పేందుకు మే 13న చార్మినార్ వద్ద మిస్ వరల్డ్ పోటీదారులతో హెరిటేజ్ వాక్ నిర్వహించనున్నారు. లాడ్ బజార్‌లో స్థానిక కళాకారులు తయారు చేసే సంప్రదాయ లక్కగాజులు, కళాత్మక వస్తువులను పోటీదారులు చూసి, వారితో సంభాషించనున్నారు. ఈ కార్యక్రమం 150కి పైగా దేశాల్లో ప్రత్యక్ష ప్రసారం కానుంది. చార్మినార్, లాడ్ బజార్ ప్రత్యేకతలను వివరిస్తూ వీటిని ప్రపంచ పర్యాటక గమ్యస్థానంగా ప్రచారం చేయనున్నారు.*

**హైదరాబాద్, (జనంసాక్షి) :**
తెలంగాణ ప్రభుత్వం ఘనంగా నిర్వహించనున్న మిస్ వరల్డ్ 2025 పోటీలు శనివారం నుంచి గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో ప్రారంభం కానున్నాయి. ఈ పోటీల కోసం అన్ని ఏర్పాట్లను ప్రభుత్వం సిద్ధం చేసింది. ప్రపంచవ్యాప్తంగా 109 దేశాల నుంచి పోటీదారులు, ప్రతినిధులు, ఆహ్వానితులు హైదరాబాద్‌కు చేరుకున్నారు. గురువారం రిహార్సల్స్ ఉత్సాహంగా జరిగాయి, అందాల తారలు తమ నడకలు, నవ్వులు, ఆకర్షణీయ దుస్తులతో స్టేజ్‌పై ఆకట్టుకున్నారు. వారి ప్రతిభను ప్రదర్శించే కార్యక్రమాలను ఎంపిక చేసి సాధన చేశారు.
ప్రారంభ వేడుకలు భారతీయ, అంతర్జాతీయ సాంస్కృతిక సమ్మేళనంతో అందరినీ ఆకర్షించనున్నాయని నిర్వాహకులు తెలిపారు. వీవీఐపీ బ్లాకులు, మీడియా గ్యాలరీ, భద్రత, అగ్నిమాపక ఏర్పాట్లు పూర్తయ్యాయి. భద్రత కోసం ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంది. మరికొంత మంది పోటీదారులు రాబోయే రెండు రోజుల్లో చేరుకుంటారని, మిస్ వరల్డ్ సంస్థ నుంచి 28 మంది నిర్వహణా ప్రతినిధులు, 17 మంది సహాయకులు ఇప్పటికే వచ్చారని నిర్వాహకులు వెల్లడించారు.

**ఓల్డ్ సిటీలో మిస్ వరల్డ్ పోటీదారులతో హెరిటేజ్ వాక్**
తెలంగాణను పర్యాటక రంగంలో అగ్రస్థానంలో నిలపాలనే లక్ష్యంతో 'తెలంగాణ- జరూర్ ఆనా..' నినాదాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేయాలని ప్రభుత్వం సంకల్పించింది. దీనివల్ల పర్యాటకం, పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని ఆశిస్తోంది. మే 31 వరకు జరిగే మిస్ వరల్డ్ కార్యక్రమాల్లో సామాన్య ప్రజలను కూడా పరిమిత సంఖ్యలో భాగస్వామ్యం చేయించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. టూరిజం వెబ్‌సైట్ (https://tourism.telangana.gov.in/eventssingle/missworldevent)లో రిజిస్టర్ చేసుకున్న వారిలో ఐదు కేంద్రాల్లో వెయ్యి మంది చొప్పున మొత్తం 5,000 మందికి పోటీలను వీక్షించే అవకాశం కల్పించనున్నారు.

## రెచ్చిపోయిన దొంగలు.. ఏకంగా ఏటీఎంకే ఎసరు

**రంగారెడ్డి:** ఆదిభట్ల రావిర్యాలలో తెల్లవారుజామున భారీ చోరీ జరిగింది. రెచ్చిపోయిన దొంగలు ఏటీఎంని బద్దలుకొట్టి రూ.29లక్షలు దోచుకెళ్లారు. నలుగురు సభ్యుల దొంగల ముఠా ఆదివారం తెల్లవారుజామున షిఫ్ట్ కారులో ఆదిభట్ల రావిర్యాల ఎస్‌బీఐ ఎటీఏం వద్దకు చేరుకున్నారు. ఎవ్వరూ లేని సమయం చూసి ఏటీఎంలోకి ప్రవేశించారు. ముసుగులు వేసుకున్న నిందితులు.. దృశ్యాలు రికార్డు కాకుండా ముందుగా సీసీ కెమెరాలకు స్ప్రే కొట్టారు. అలాగే ఎమర్జెన్సీ సైరన్ మోగకుండా సెన్సార్ వైర్లను కట్ చేశారు. కట్టర్, ఇనుపరాడ్ల సహాయంతో ఏటీఎంను పగలకొట్టారు. నాలుగు నిమిషాల్లోనే ఏటీఎంను పగలకొట్టి డబ్బులు బయటకు తీశారు. అనంతరం కారుల్లో పరారయ్యారు. స్థానికుల సమాచారం మేరకు మహేశ్వరం డీసీపీ సునీతారెడ్డి, ఏసీపీ రాజు, ఆదిభట్ల పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. చోరీ ప్రాంతాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పారిపోయిన నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. చోరీ సమయంలో ఏటీఎంలో రూ.29 లక్షలు ఉన్నట్లు బ్యాంకు మేనేజర్ తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఉత్తీర్ణశాతం పెరిగింది

### అత్యున్నత ఉపాధ్యాయులతో విద్యార్థులకు బోధన

- మంచి ఫలితాల కోసం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించండి
- జిల్లా విద్యాధికారి సుసేందర్ రావు



మెయిన్‌లో..

## యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే ప్రమాదం


- జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ బెస్ట్ ప్రమాదంలో ముగ్గురు కాంట్రాక్ట్ కార్మికుల మృతి బాధాకరం
- బాధిత కుటుంబాలకు రూ.50 లక్షల పరిహారం, పర్మినెంట్ ఉద్యోగం ఇవ్వాలి
- యూనియన్ అధ్యక్షుడు డిజి నరసింహారావు




మెయిన్‌లో..

## శిథిలావస్థలో ఉన్న భవనాల వివరాలపై సర్వే చేయండి

జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్‌వి కర్ణన్



మెయిన్‌లో..

# అంగరంగ వైభవంగా శ్రీ వాసవి మాత నగరేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట

• జగద్గురు శంకరాచార్య పుష్పగిరి పీఠాధిపతి శ్రీ విద్యా శంకర భారతి మహాస్వామిచే ప్రాణప్రతిష్ట





**అల్వాల్, మే 8(జనంసాక్షి):** శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత, నగరేశ్వర స్వామి మూర్తులతో కొలువైన అల్వాల్ పట్టణం మహిమాన్విత క్షేత్రంగా విరాజిల్లుతుందని జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మహాసంస్థాన పీఠాధిపతులు, శ్రీమత్పరహంస పరివ్రాజకాచార్య అనంత శ్రీవీభూషిత శ్రీ విద్యా శంకర భారతి మహాస్వామి అన్నారు. గురువారం అల్వాల్ పట్టణ పరిధి సాయిసూర్యనగర్, ఫెజ్ -2, మురళీ కృష్ణ కాలనీ (వాసవిమాత టెంపుల్ రోడ్డు)లో వెలసిన శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి సమేత నగరేశ్వర స్వామి దేవాలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రాణ ప్రతిష్ట చేశారు. ఆర్యవైశ్య సంఘం అల్వాల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన మరియు యాదాద్రి దేవాలయ ప్రధాన అర్చకులు, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కాల్వ సుజాత, మాజీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త విశిష్ట అతిథులుగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. సందర్భంగా అతిధులను శాలువాలతో నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. అనంతరం స్థల దాతలు, జీవిత సభ్యులు, ధర్మకర్తలకు, దాతలను, మోమెంటోలు అందజేసి, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అల్వాల్ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు సిరిపురం ఆనంద్ బాబు ప్రొద్దుటూరు నాగేశ్వరరావు, అమర శ్రీను, ఉప్పల రాంబాబు, గంగాధర్, జి జగ్గయ్య, పెద్ది రమేష్, గంగా రవి కుమార్, మందమూల వీరేశం, ఆలయ ధర్మకర్తలు, జీవితకాల సభ్యులు, స్తల దాతలు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి మాత జయంతి ఉత్సవాలు



**ఉప్పల్ మే 8 (జనంసాక్షి):** రథోత్సవంలో పాల్గొన్న మందుముల పరమేశ్వర్ రెడ్డి ఉప్పల్‌లో వాసవిమాత జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఉప్పల్ ఆర్యవైశ్య సంఘం చేపట్టిన కార్యక్రమానికి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప్పల్లోని రామాలయంలో వద్ద రథోత్సవం లో ఉప్పల్ ఆర్యవైశ్య సంఘం నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ రథోత్సవం ఉప్పల్ సాత్ స్వరూప్‌నగర్‌లోని కన్యకా పరమేశ్వరి దేవాలయం వరకు కొనసాగింది. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో బిక్కుమాల రమేష్ గుప్త, బిక్కుమాల అశోక్ గుప్త, బిక్కుమాల సుధాకర్ గుప్త, బిక్కుమాల దయానంద్ గుప్త, బిక్కుమాల రవి గుప్త, బిక్కుమాల సంతోష్ గుప్తా, బిక్కుమాల జగన్ గుప్త, బిక్కుమాల సంతోష్ గుప్త , పాలడుగు సంతోష్, దాల్చా రాకేష్, రేణిగుంట కిరణ్, హరి గుప్త, నరేష్ గుప్త, ఉప్పు శంకర్ గుప్తా, శ్రావణ గుప్త, శ్రీకాంత్ గుప్త, ఉప్పల్ ఆర్య వైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

## వ్యాపారస్తులు ట్రేడ్ లైసెన్స్‌లు తప్పనిసరి

• అపరిచిత వ్యక్తుల ద్వారా మోసపోవద్దు
• మున్సిపల్ కమిషనర్ విక్రం సింహారెడ్డి



**తాండూరు మే 8(జనంసాక్షి):** వ్యాపారసంస్థల యాజమానులు ట్రేడ్ లైసెన్స్ లు తప్పనిసరి పొందాలని మున్సిపల్ కమిషనర్ విక్రం సింహారెడ్డి పేర్కొన్నారు. గురువారం మున్సిపల్ కమిషనర్ విక్రం సింహారెడ్డి ఓ ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ పట్టణములోని షాపుల యందు మా సిబ్బంది ట్రేడ్ లైసెన్స్ వసులు చేస్తున్నారు. వారికి ఆన్లైన్ ద్వారా మాత్రమే పేమెంటు చేయగలరని తెలిపారు. అపరిచిత వ్యక్తుల ద్వారా మోసపోవద్దని సూచించారు. ఇలాంటి వాళ్ళు ఎవరైనా ఫోన్ చేస్తే వ్యాపారస్తులు ఎవరు కూడా స్పందించకండి. డబ్బులు వేయకండి. దయచేసి మా సిబ్బంది మీ దగ్గరికి వచ్చి మీ ఫోన్ ద్వారానే ఆన్లైన్ ద్వారా డబ్బులు తీసుకోవటం జరుగుతుందన్నారు. పట్టణ వ్యాపార సమస్యల యజమానులు సహకరించగలరని విజ్ఞప్తి చేశారు.

## బండారి రాజిరెడ్డి సేవలను మరిచిపోలేం

డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి



**హైదరాబాద్, మే 8 (జనంసాక్షి) :** ఉప్పల్ నియోజకవర్గ తొలి శాసన సభ్యులుగా, టీటీడీ బోర్డు సభ్యులుగా, కాప్రా మున్సిపల్ చైర్మన్‌గా అనేక సేవలందించిన కీ.శే. బండారి రాజిరెడ్డి అనా రోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీల త శోభన్ రెడ్డి, టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి... రాజిరెడ్డి పార్థివ దేహానికి శ్రద్ధాంజలి అర్పించారు. డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ రాజిరెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నానని, ఆయన సేవలను మర్చిపోలేమని అన్నారు.


## సీఐటీయూ ఆధ్వర్యంలో ఆటోనగర్‌లో పోస్టర్ ఆవిష్కరణ




**హయత్ నగర్, మే 8 (జనంసాక్షి):** ఈ నెల 20న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం చంద్రమోహన్ కార్మికులకు విజ్ఞప్తి చేశారు. గత కొన్ని ఏళ్ల నుండి ప్రభుత్వ రంగాన్ని అవహేళన చేస్తూ ప్రభుత్వ రంగ పరిశ్రమల వాటాలను పారిశ్రామికవేత్తలకు కారు చౌకగా అమ్మి ప్రజాధనాన్ని పాలకవర్గాలు లూటీ చేస్తున్నాయని వారు అన్నారు. పాలకవర్గాలు కార్మిక వర్గాన్ని లేబర్ కోడులతో పారిశ్రామికవేత్తలకు బానిసలుగా మారుస్తున్నారని, తక్షణమే కేంద్ర ప్రభుత్వము నాలుగు లేబర్ కోడులను రద్దుచేసి గతంలో ఉన్న 29 లేబర్ చట్టాలను అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక వర్గానికి వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కీసరి నర్సిరెడ్డి, సిహెచ్ కృష్ణయ్య, ఎం నరహరి, వెంకటమ్మ, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

## యాచారం మండలం ఐఎన్‌టియుసి అధ్యక్షునిగా కొమ్ము సురేష్

**యాచారం ,(జనంసాక్షి):** యాచారం మండలం చౌదర్పల్లి గ్రామానికి చెందిన కొమ్ము సురేష్‌ని యాచారం మండలం ఐఎన్‌టియుసి అధ్యక్షునిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీచేసిన ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఇన్చార్జ్ పాలకూర్ల ఐలేష్ గౌడ్ ఈ సందర్భంగా కొమ్ము సురేష్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్రెడ్డి రంగారెడ్డి, మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, సేవాదళ్ అధ్యక్షుడు మంకాల దాసు, డిసిసి ప్రధాన కార్యదర్శి ముచ్చర్ల సంపత్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌదర్పల్లి మాజీ ఎంపిటిసి రాజేందర్ రెడ్డి, నాయకులు కంబాలపల్లి కృష్ణ, ప్రభాస్ పాల్గొన్నారు



## ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే రాజిరెడ్డి మృతి



**ఉప్పల్ మే 8 (జనంసాక్షి):** ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి గురువారం ఉదయం తన నివాసం హబ్సిగూడలో మరణించారు. 1945లో ఉప్పల్ పరిధి మల్లాపూర్‌లో ఆయన జన్మించారు. మల్లాపూర్ జడ్పీహెచ్‌ఎస్‌లో 9వ తరగతి వరకు చదివారు. కాంగ్రెస్ ద్వారా రాజకీయాల్లోకి వచ్చారు. కాప్రా మున్సిపాలిటీ చైర్మన్గా, టీటీడీ బోర్డు మెంబర్లు ఆయన పని చేశారు, 2009లో ఉప్పల్ ఎమ్మెల్యేగా పోటీ టిఆర్‌ఎస్ అభ్యర్థి ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి పై 28,183 ఓట్ల మెజారిటీతో గెలిచారు.

## ఉప్పల్‌లో యువకుడి ఆత్మహత్య




**ఉప్పల్ మే 8 (జనంసాక్షి):** ఉప్పల్ పీఎస్ పరిధిలో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు తెలిపిన వివరాలు.. బీరప్ప గడ్డకు చెందిన సుబ్బయ్య కుమారుడు ప్రవీణ్ కుమార్(18) ఇంట్లోనే ఉండేవాడు. తల్లి బయటకు వెళ్లి ఇంటికి తిరిగిరాగా లోపలి నుంచి గడియపెట్టి ఉంది. స్థానికుల సాయంతో తలుపులు తెరిచి చూడగా ప్రవీణ్ ఉరేసుకుని కనిపించాడు. పోలీసులు వచ్చి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టిన పోలీసులు.

## దీర్ఘకాలిక వృద్ధి దిశగా సత్వా సుకున్ లైఫ్ కేర్ లిమిటెడ్

**ఖైరతాబాద్, మే 08 (జనంసాక్షి):** అరోమా, గృహ అలంకరణ ఉత్పత్తుల ప్రముఖ తయారీదారు సత్వా సుకున్ లైఫ్ కేర్ లిమిటెడ్ సుస్థిర దీర్ఘకాలిక వృద్ధి దిశగా పయనిస్తోందని సత్వా సుకున్ లైఫ్ కేర్ లిమిటెడ్ ఎండీ ఎంఐటి తరుణ్ కుమార్ బ్రహ్మ భట్ గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మార్చి 31 తో ముగిసిన నాల్గవ త్రైమాసికం, పన్నెండు నెలల ఆర్థిక ఫలితాలను ప్రకటించారు. క్యూ-4 ప్రాఫిట్ పెరిగి 74.5 శాతం వృద్ధి సాధించిందన్నారు. రూ.48 కోట్ల రైట్స్ ఇష్యూ సాధించిందన్నారు.

## రూ.63 లక్షలతో పెండింగ్ బాక్స్‌డ్రెయిన్ పనులు ప్రారంభం



**అల్వాల్, మే 8(జనంసాక్షి):** మచ్చబొల్లారం డివిజన్‌లోని కూటియా ఆలయం సమీపంలో పెండింగ్‌లో ఉన్న బాక్స్‌డ్రెయిన్ పనులు గురువారం కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ శంకుస్థాపన చేశారు. ఈ బాక్స్‌డ్రెయిన్ పనులు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు చొరవతో రూ.2.5కోట్ల అంచనా వ్యయంతో ప్రారంభమయ్యాయి. అయితే పలు సాంకేతిక, నిర్వాహక కారణాలవల్ల పనులు ఆలస్యం కావడంతో నిధులు సరిపోలేదు. మిగిలిన పనుల కోసం తాజాగా రూ.63 లక్షలు మంజూరు చేయగా, వాటితో పనులను కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు సురేందర్ రెడ్డి, శ్రీశైలం, లడ్డూ, వెంకటేశ్, రమేష్, రాజు, రాజ్ కుమార్, బబులు, మధు, విజయ్ కుమార్, హరిబాబు, నర్సింహ్, కె.జి. రాజు, భీమ్ రావు, వెంకట్ గౌడ్, హరిబాబు గౌడ్. రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు నగేశ్ యాదవ్, రూపేష్, దీక్షిత్, త్రిపాఠిరాయ్, ప్రదీప్, రాజేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణకు శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఘన స్వాగతం



**శంషాబాద్, మే 8 (జనంసాక్షి):** తమిళనాడు పర్యటన ముగించుకుని శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణకు సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు పానుగంటి పర్వతాలు, శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఘనంగా స్వాగతం పలికారు.

## ఓయూలో బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ పరీక్షా ఫలితాలు విడుదల




**ఓయూ మే 8 (జనంసాక్షి):** ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొ.శశికాంత్ తెలిపారు. బీఈడీ (ఏఎస్డీ), బీఈడీ (హెచ్ఐ), బీఈడీ (ఎల్డీ), బీఈడీ (ఎంఆర్‌వి) తదితర కోర్సుల సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షల ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్సైట్ www.osmania.ac.in చూసుకోవాలని సూచించారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన తహశీల్దార్



**బషీరాబాద్,మే 08 (జనంసాక్షి):** బషీరాబాద్ మండలం పరిధిలో కాసింపూర్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహశీల్దార్ వై.వెంకటేష్ పరిశీలించారు. ఈ సందర్భంలో ఆయన రైతులతో మాట్లాడుతూ రైతుల కోసం ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని,రైతు పండించిన ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, తేమశాతం చూసి, భారదాని ఇవ్వాలని,రైతులు కొనుగోలు కేంద్రం వద్దకు తీసుకువచ్చిన వడ్లను వెంటనే తూకం వేయాలని సూచనలు చేశారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిసిలు రాములు,రైతులు, ఉన్నారు.

## లైసెన్స్‌డ్ సర్వేయర్ల శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

- మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** తెలంగాణ ప్రభుత్వం భూ సంబంధిత సమస్యలను పరిష్కరించడానికి ప్రతిష్టాత్మకమైన భూభారతి చట్టం 2025ను రూపొందించటం జరిగిందని, చట్టం అమలులో భాగంగా రెవెన్యూ అడ్మినిస్ట్రేషన్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ డిపార్ట్‌మెంట్ సహాయం కోసం లైసెన్స్‌డ్ సర్వేయర్ శిక్షణకు మీ సేవ ద్వారా ఈ నెల 17వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ లైసెన్స్ పొందిన సర్వేయర్లకు శిక్షణ ఇచ్చిన తదుపరి జిల్లాల్లో లైసెన్స్ సర్వేయర్లుగా నియమించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణను ఈ నెల 26 నుండి జూలై 26వ తేదీ వరకు 50 పని దినాలలో శిక్షణను అందిస్తారని తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు సంబంధిత ధ్రువ పత్రాలతో మీ సేవ ద్వారా ఈ నెల 17 లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## పంచాయతీ కార్యదర్శుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెస్తాం : పట్నం మహేందర్ రెడ్డి

**మోమిన్ పేట మే 8 (జనంసాక్షి):** గ్రామీణ ప్రాంతాల్లో పరిపాలనకు ప్రజలకు ఎంతో సేవలు అందిస్తున్న గ్రామపంచాయతీ కార్యదర్శుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తామని తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణ గ్రామ పంచాయతీ కార్యదర్శుల ఫెడరేషన్ అధ్యక్షుడు ఏ శ్రీకాంత్ గౌడ్ ప్రధాన కార్యదర్శి నాగరాజు గౌరవ అధ్యక్షుడు సందీప్ తదితరులు గురువారం ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డిని కలిసి తమ సమస్యలను వివరించారు. తమ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 10న నిర్వహించే రాష్ట్ర స్థాయి పంచాయతీ కార్యదర్శుల సదస్సుకు రావాల్సిందిగా ఆయనను ఆహ్వానించారు. గతంలో వికారాబాద్ రంగారెడ్డి మేడ్చల్ జిల్లాలలో పంచాయతీ కార్యదర్శుల రెగ్యులరైజేషన్ కోసం మంత్రిగా మహేందర్ రెడ్డి సహకరించిన విషయాన్నీ గుర్తు చేస్తూ ప్రస్తుతం తమకున్న సమస్యలను ప్రభుత్వానికి వివరించేందుకు మరో మారు సహకరించాలని వారు మహేందర్ రెడ్డిని కోరారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా నాలుగు సంవత్సరాల కాలం పూర్తి చేసుకొని గ్రేడ్ 4 పంచాయతీ కార్యదర్శి గా క్రమ బద్ధీకరించ బడిన వారి సర్వీస్ లో ఏడాది సేవా కాలం పూర్తి అయినందున ప్రభావిత తేదీని ప్రకటిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేయాలని అందుకు మంత్రి సీతక్క, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కకి వివరించాలని వారు మహేందర్ రెడ్డి ని కోరారు. ఫీల్డ్ అసిస్టెంట్లు లేని గ్రామ పంచాయతీలకు ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లను నియమించి, సామాజిక తనిఖీల్లో పంచాయతీ కార్యదర్శులకు బాధ్యులు చేయరాదని వారు కోరారు. క్రీడా కోటాలో ఎంపికైన 98 మంది జిపిఎస్‌లను తొలగించిన నేపథ్యంలో వారిని సర్వీసులోకి తీసుకొని క్రమబద్ధీకరణ చేయాలని సంఘం నేతలు డిమాండ్ చేశారు. వారి సమస్యలను విన్న మహేందర్ రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకు వస్తానని వివరించారు. ప్రభుత్వ సలహాదారు వేమ్ నరేందర్ రెడ్డి, మంత్రి సీతక్కతో చర్చిస్తామని సమస్యను డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, సీఎం రేవంత్ రెడ్డిల



దృష్టికి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. పంచాయతీ కార్యదర్శులు సేవలను ఆయన కొనియాడుతూ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి, ఫలాలను ప్రజలకు, నిరుపేదలకు, రైతులకు, యువతకు, మహిళలకు అందేలా చూడాలని ఆయన వారికి సూచించారు. పంచాయతీ కార్యదర్శుల ఫెడరేషన్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు రవిశెట్టి, ప్రధాన కార్యదర్శి సంజీవ కుమార్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ నరేందర్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యుడు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం విజయవంతం చేసిన కాంగ్రెస్ నాయకులు



**జిల్లేడు చౌదరిగుడా (జనంసాక్షి):** జిల్లేడు చౌదరిగూడ మండల పరిధి రావిర్యాల, గుర్రం పల్లి గ్రామంలో గురువారం నాడు జై బాబు, జై భీమ్, జై సంవిధన్, పాదయాత్ర మండల్ అధ్యక్షుడు చలివేంద్రం పల్లిరాజు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శంకరయ్య ప్రారంభించారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలు ప్రజలకు వివరించారు. ఇంద్రమ్మ ఇల్లు, ఉచిత కరెంటు, గ్యాస్ సబ్సిడీ, సన్న బియ్యం, మహిళలకు ఉచిత బస్సు రవాణా, పథకాలపై ప్రజలకు వివరించారు, కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు బాగున్నాయని మహిళలు హర్షంవ్యక్తం చేశారు. రవీర్యాల గ్రామంలో ప్రజలు భారీగా తరలిరావడంతో ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం స్థానికులు కాంగ్రెస్ పార్టీ నాయకులు విజయవంతం చేయడంపై ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బాలరాజు. జడ్పిటిసి విశాల. మహిళ అధ్యక్షురాలు పిట్ట రజిత. గుర్రంపల్లి ఆంజ నేయులు. మార్కెట్ డైరెక్టర్ వెంకట్ నర్సింహారెడ్డి. పద్మారం మాజీ సర్పంచ్ నర్సింలు. కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్. మాజీ యూత్ అధ్యక్షుడు వేణు. రాజు. రవి. భీమ్ రాజ్. లు పాల్గొన్నారు.




## అన్నదాతల అవగాహన సదస్సు

- గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్



**షాబాద్, మే 08 (జనంసాక్షి):** పండించే ప్రతి పంటలో మెలకువలను తెలుసుకొని పంటల దిగుబడులను అధికంగా పొందాలని గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావాలి చంద్రశేఖర్ అన్నారు. గురువారం మండల పరిధిలోని చిన్న సోల్ పెట్, లక్ష్మణ్ రావు గూడ గ్రామాలలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు డాక్టర్ అపర్ణ, డాక్టర్ ఉమా, మండల వ్యవసాయ అధికారి వెంకటేశంతో కలిసి గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ కావలి చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... తక్కువ యూరియా వాడి సాగు ఖర్చును తగ్గించాలని అన్నారు. అవసరం మేరకు రసాయనాలను వాడి నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడాలన్నారు. రసీదులను భద్రపరిచి కష్టకాలంలో నష్టపరిహారాన్ని పొందవచ్చు అన్నారు. సాగు నీటిని ఆదా చేసి భావితరాలకు అందించాలన్నారు. పంటమార్పిడి చేస్తూ సుస్థిర ఆదాయాన్ని పొందాలన్నారు. అలాగే చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న సోలిపేట్ మాజీ సర్పంచ్ జనార్దన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ కుమ్మరి విట్టల్, వ్యవసాయ అధికారులు రాజేశ్వరి, కిరణ్మయి, కాంగ్రెస్ పార్టీ నాయకులు నరేందర్, రాజేందర్ రెడ్డి, హరికిషన్ రెడ్డి, కృష్ణ యాదవ్, రమేష్, యాదయ్య, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ మే 8 (జనంసాక్షి):** కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే కూడా శ్రీశైలం గౌడ్ గురువారం గాజుల రామారంలోని పార్టీ కార్యాలయంలో అర్హులైన పలువురికి ఆరోగ్యశ్రీ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ సీఎం సహాయనిది పేద మధ్యతరగతి ప్రజలకు కొండంత అండగా ఉంటుందన్నారు. అనారోగ్యంతో చికిత్సపొందిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన కృష్ణవేణి, పుష్పమ్మ, బీరప్ప, రేణుక, లకు ఒక్కొక్కరికి 60 వేల రూపాయలు చొప్పున చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రైవేటు ఆసుపత్రులకు దీటుగా వైద్యం అందించడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఉచితంగా విద్య, వైద్యన్నీ అందించడానికి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, స్థానిక నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన బాక్స్ క్రికెట్ టోర్నమెంట్



**కుత్బుల్లాపూర్ మే 8 (జనంసాక్షి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లిలోని మిర్లిన్ గాలేక్సియా గేటెడ్ కమ్యూనిటీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బాక్స్ క్రికెట్ టోర్నమెంట్ గురువారం తో ముగిసింది. ఉత్కంఠంగా సాగిన టోర్నమెంట్లో మొత్తం ఆరుజట్లు పాల్గొనట్లు నిర్వాహకులు తెలిపారు. మెర్లిన్ సన్రైజర్స్ జట్టు విజేతగా నిలిచినట్టు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెర్లిన్ బిల్డర్స్ అధినేత నారాయణరెడ్డి హాజరై విజేతకు ట్రోఫీ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శారీరక దారుణ్యంతో పాటు మానసికల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. విజేత జట్టుకు ఆయన అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సుకు తృటిలో తప్పిన ప్రమాదం




**చేవెళ్ల,మే 08 (జనంసాక్షి):** హైదరాబాద్ నుండి బీజాపూర్ జాతీయ రహదారిపై ఆర్టీసీ బస్సుకు తృటిలో ప్రమాదం తప్పింది. ఈ సంఘటన చేవెళ్ల మండల పరిధిలోని మీర్జాగూడ సమీపంలో బస్సు కమాన్ పట్టలు విరగడంతో రోడ్డు ప్రక్కకు దూసికేళ్ళిన ఆర్టీసీ బస్సు, బస్సులో సుమారు వంద మందికి పైగా ప్రయాణికులు ఉన్నారు. ఈ ప్రమాదంలో బస్సులో ఉన్న వారికి ఎలాంటి ప్రమాదం జరగలేదు. దీంతో ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్న ప్రయాణికులు ఎందరు పాలకులు మారినా ఈ రోడ్డు సమస్య తీరదని పలువురి ఆవేదన వ్యక్తంచేశారు. బీజాపూర్ హైవే రోడ్డు పనులు జరిగితే ఇలాంటి సంఘటనలు జరగాలని ప్రయాణికులు తెలిపారు.

## ఓఆర్ఆర్ ఎగ్జిట్ వద్ద ప్రమాదంతో వ్యక్తి మృతి



**రాజేంద్రనగర్,మే8(జనంసాక్షి):** రాజేంద్రనగర్ ఔటర్ రింగ్గు రొడ్డు పై టయోటో కారు బీభత్సంతో రికవరీ డ్రైవర్ మృత్యువాత పడ్డాడు. గురువారం రాజేంద్రనగర్ ఇన్స్పెక్టర్ రాజేందర్ గౌడ్ తెలిపిన ప్రకారం హైదరాబాద్ నుండి ఔటర్ రింగురోడ్డు మీదుగా శంషాబాద్ వైపు వెళుతున్న ఓ కార్, నిద్ర మత్తులో మీడియన్కి తగిలి బ్రేక్ డౌన్ ఐన కారు. అది గమనించి సహాయం చేయడానికి ఆగిన మరొక కారు. ఇంతలో శంషాబాద్ వైపు నుండి టిజిపిఎ వైపు వెళుతున్న రికవరీ వ్యాన్ డ్రైవర్ శివకేశవ్ రోడ్డు దాటి వచ్చి బ్రేక్ డౌన్ అయినా కారుటైరు మారుస్తుండగా మితిమీరిన వేగంతో దూసుకొచ్చి కారును ఢీ కొట్టిన టయోటో కారుతో స్పాట్‌లో ప్రాణాలు విడిచిన రికవరీ వ్యాన్ డ్రైవర్ శివకేశవ సహాయం చేయడానికి వచ్చి మృత్యువాత పడ్డాడు. సందర్భంగా ఇన్స్పెక్టర్ రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ ప్రయాణానికి బయలుదేరే ముందు వెహికల్ కండిషన్, ఫ్యూల్ చేసుకోవాలని, వాహనాన్ని అత్యవసరంగా ఆపే పరిస్తితి వస్తే ఎమర్జెన్సీ పార్కింగ్ లోనే ఆపాలని, ఓ ఆర్ ఆర్ పై బ్రేక్ డౌన్ అయితే వెంటనే ఎమర్జెన్సీ పార్కింగ్ ఇండికేటర్స్ ఏర్పాటుచేయాలని వెంటనే ఓఆర్ఆర్ ఎమర్జెన్సీ నెంబర్ 14449కి లేదా డయల్ 100కు చేయాలని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సూచించారు.

## ఓయూ పరిధిలో ఎంఫార్మసీ పరీక్షా తేదీల ఖరారు



**హబ్సిగూడ మే8(జనంసాక్షి):** ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంఫార్మసీ పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఫార్మసీ (పీసీఐ) మొదటి, మూడో సెమిస్టర్ మెయిన్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్షలను వచ్చే నెల 4వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్లో www.osmania.ac.inలో చూసుకోవాలని సూచించారు. ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంపీఈడీ పరీక్షల జవాబు పత్రాల నకలు పొందేందుకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీఈడీ మొదటి సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షా ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. జవాబు పత్రాల నకలు పొందేందుకు ఒక్కో పేపరు రూ.1,000 చొప్పున చెల్లించి వచ్చే నెల 6వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

## ప్రమాదవశాత్తు ఇల్లుకాలీ లక్ష రూపాయలకు పైగా నష్టం

- ప్రభుత్వం నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలి
- మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య యాదవ్




**మోమిన్ పేట మే 8(జనంసాక్షి):** ప్రమాదవశాత్తు నివాసం ఉంటున్న ఇల్లు పూర్తిగాకాలీ లక్ష రూపాయలకు పైగా నష్టం జరిగిన సంఘటన మోమిన్ పేట మండల పరిధిలోని మోరంగపల్లి గ్రామంలో గురువారం ఉదయం చోటుచేసుకుంది ఈ సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి మోరంగపల్లి గ్రామానికి చెందిన బుడగ జంగం కుమారి దుర్గమ్మ భర్త చంద్రయ్యలకు చెందిన ఇల్లు ప్రమాదవశాత్తు నిప్పంటుకొని పూర్తిగా కాలిపోయింది ఇంట్లో ఉన్న 15వేల రూపాయలు నాకొద్దుతో పాటు బట్టలు తిండి గింజలు బడిబాసన్లు పూర్తిగా కాలీ బూడిదయ్యాయి బాధిత కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు పేర్కొన్నారు సమాచారం అందుకున్న రెవెన్యూ సిబ్బంది గ్రామానికి చేరుకొని పంపినామా నిర్వహించారు పంచనామా రిపోర్టునుపై అధికారుల దృష్టికి తీసుకెళ్లి బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు బాధిత కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య యాదవ్ డీసీసీ ప్రధాన కార్యదర్శి మాణయ్య యాదవ్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పులిగారి బాబు మాజీ వార్డు సభ్యులు రవీందర్ ప్రభుత్వాన్ని సూచించారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ఐక్యత ర్యాలీ విజయవంతం చేయండి



**తాండూరు మే8(జనంసాక్షి):** తొలి స్వాతంత్ర్య సమరయోధుడు మొఘలులతో పోరాడి వారిని గడగడలాడించి భారతదేశ కీర్తిపతాకం ఎగురవేసిన తొలి హిందూ మహారాజు మహారాణా ప్రతాప్ సింగ్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుటకు రాజపుత్ సంఘం ఆధ్వర్యంలో హిందూ బందువులందరు బైక్ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేసి హిందూ ఐక్యతను చాటాలని కోరుతూ పహల్గాంలాంటి ముష్కరుల దాడులకు ధీటుగా హిందూ ఐక్యతద్వారా మనసత్తా చాటాలని పిలుపునిచ్చారు. శుక్రవారము తేది. 9 ఉదయం 8గంటలకు బైక్ ర్యాలీ పట్టణంలోని కాళికాదేవి మందిర్, శాంతమహల్ చౌరస్తా నుండి భద్రేశ్వరచౌక్, గాంధీచౌక్ మీదుగా పాతకూరగాయల మార్కెట్ నుండి మహారాణా ప్రతాప్ సింగ్ విగ్రహం, ఖాంజాపూర్ గేట్ వరకు నిర్వహిస్తారు. కావున మన హిందూ బంధువులందరు ఈ ర్యాలీలో భారీగా పాల్గొని హిందూ ఐక్యతను చాటాలని కల్వరాజవంశి కోరుతూ విజ్ఞప్తి చేశారు.

## క్యాంపెయిన్ అగైనెస్ట్ చైల్డ్ లేబర్ ఆధ్వర్యంలో 44 రోజుల యాక్షన్ ప్లాన్




**హబ్సిగూడ మే8(జనంసాక్షి):** తెలంగాణ చాప్టర్ CACL (క్యాంపెనింగ్ అగైనెస్ట్ చైల్డ్ లేబర్) స్టేట్ కమిటీ 'సభ్యుల సమావేశం ఆన్‌లైన్ జూమ్‌లో జరిగింది. ఈ సందర్భంగా దేశ వ్యాప్తంగా చేపట్టిన 'బడి-ముద్దు - పని వద్దు' అనే అంశంపై చర్చించి అన్ని జిల్లాలలో చేపట్టుటకు కార్యక్రమము రూపొందించుటకై చర్చించడం జరిగింది. విద్యావంతులు, మేధావులు, పిల్లల తల్లచంద్రులు ప్రభుత్వ విభాగాలైన పోలీసు, లేబర్, చైల్డ్ అధికారులతో చర్చలు జరపడం, ర్యాలీలు నిర్వహించి ప్రజల్లో బాలకార్మిక నిర్మూలన పై అవగాహన కల్పించి బడిబయట ఉన్న పిలలను బడిలో చేర్పించాలని నిశ్చయించినారు. వివిధ అసంఘటిత రంగాలలో పనిచేస్తున్న పిల్లలను పనిని మాన్పించి వారికి మంచి భవిష్యత్ అందేలా చదువులవైపు తీసుకెళ్ళాలని వక్తలు సూచించారు. ఇండ్లల్లో పని చేయిస్తున్న వారిని అవగాహన కల్పించి పనుల నుండి పిల్లలకు విముక్తి కల్పించాలని సూచించారు. తల్ల దండ్రులు లేని పిల్లులు మరియు సింగిల్ పేరెంట్స్ పిల్లలు అదే విధంగా శ్రమపై ఆధారపడిన వారికి అవగాహన కల్పించాలని సూచించారు. త్వరలో అన్ని జిల్లాలలో కార్యక్రమాలు నిర్వహించ నున్నామని తెలపారు.ఈ కార్యక్రమంలో CALL రాష్ట్ర కన్వీనర్ M.A. సలీమ్, రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ బండి సాయన్న, శ్రీ హరిప్రసాద్, శ్రీ సంజీవ్, శ్రీ మనోహర్, శ్రీ కైలాస్ ,శ్రీ యాదయ్య పాల్గొన్నారు

## పెట్రోల్ పోయించుకుని ఉడాయించిన యువకులపై కేసు నమోదు



**బంజారాహిల్స్ మే8(జనంసాక్షి):** పెట్రోల్ పోయించుకుని బిల్లు చెల్లించకుండా ఉడాయించిన వ్యక్తులపై బంజారాహిల్స్ పోలీసులు చీటింగ్ కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. బంజారాహిల్స్ రోడ్ నెం-5లోని దేవరకొండ బస్తీలో నివాసం ఉంటున్న అనికేత్ కుమార్ (23) అనే యువకుడు బంజారాహిల్స్ రోడ్ నెం-3లోని ఆస్కి పక్కనున్న పెట్రోల్ బంక్‌లో క్యాషియర్‌గా పనిచేస్తుంటాడు. ఈనెల 4న తెల్లవారుజామున 4 గంటల ప్రాంతంలో అనికేత్ డ్యూటీలో ఉండగా నలుగురు యువకులు రెండు డ్యూక్ బైక్‌ల మీద అక్కడకు చేరుకున్నారు. ఒకబైక్‌లో ఆరులీటర్ల పెట్రోల్ పోసుకోగా, మరో బైక్‌లో రూ.1000 విలువైన పెట్రోల్ పోయించుకున్నారు. బిల్లు ఇవ్వాలని క్యాషియర్‌ను కోరగా బిల్లు రాస్తున్న సమయంలో బైక్‌ల మీద ఉన్న యువకులు వేగంగా పారిపోయారు. ఈ మేరకు బాధితుడు అనికేత్ కుమార్ గురువారం బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా బీఎన్ఎస్ 318(4),316(2) సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## కృత్రిమ మేధపై ఇంజనీరింగ్ విద్యార్థులకు శిక్షణ

- ఈ నెల 15 నుంచి నెల రోజులపాటు
- ప్రపంచంలో మొదటి తెలుగు ఎల్ఎల్ఎం రూపొందించడమే లక్ష్యం




**హైదరాబాద్, మే 8 (జనంసాక్షి) :** ఇంజనీరింగ్ విద్యార్థులకు కృత్రిమ మేధపై నైపుణ్యం కల్పించడమే లక్ష్యంగా 'సమ్మర్ ఆఫ్ ఏఐ' శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు విశ్వం. ఏఐ (VISWAM.AI) సెంటర్ హెడ్, కిరణ్ చంద్ర తెలిపారు. శత సహస్ర యాగం అనే ఈ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్ నెల రోజుల పాటు జరగనుందన్నారు. ఇది ప్రపంచంలో మొట్టమొదటి తెలుగు లార్జ్ లాంగ్వేజ్ మోడల్ (ఎల్ఎల్ఎం) అభివృద్ధికి తోడ్పాటు అందించనుందన్నారు. దీని ద్వారా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో ఉన్న లక్ష మందికి పైగా ఇంజినీరింగ్ విద్యార్థులకు లబ్ధి చేకూరనుందన్నారు. ఐఐఐటీ హైదరాబాద్, స్వేచ్ఛ, మెటా, హెచ్చ్వైఎస్ఈఏ, ఒజోనెటెల్ తదితర సంస్థల సహకారంతో ఇది రూపుదిద్దుకుందన్నారు. విద్యార్థులు ఏఐ/ఎంఎల్ ప్రాథమికాంశాలు, డేటా ప్రిపరేషన్, మోడల్ బిల్డింగ్, డిప్లాయ్మెంట్ వంటి అంశాలలో నైపుణ్యం పొందుతారన్నారు. ఈ హైబ్రిడ్ (ఆన్‌లైన్, ఆఫ్‌లైన్) కోర్సు ద్వారా విద్యార్థులు తెలుగు ఎల్ఎల్ఎం అభివృద్ధిలో భాగస్వాములవుతారన్నారు. ఇందులో డేటా సేకరణ, డేటా క్యూరేషన్, ఇండిక్ (తెలుగు) డేటాసెట్ నిర్మాణం, ఆపై ఆ డేటా ఆధారంగా విద్యార్థులు ఏఐ మోడల్ అభివృద్ధిని సమగ్రంగా నేర్చుకుంటారని తెలిపారు.

## వెంకటాపురంలో బీఆర్ఎస్ యువ నాయకుల వినూత్న కార్యక్రమం

- మూగ జీవాల కోసం రోడ్ల పక్కన నీటి తొట్టిలు






**అల్వాల్, మే 8 (జనంసాక్షి):** వెంకటాపురం సర్కిల్‌లోని పీజేఆర్ విగ్రహం వద్ద బీఆర్ఎస్ యువ నాయకుడు అరవింద్ ఆధ్వర్యంలో "హెల్పింగ్ ద వాయిస్‌లెస్ - ప్లేసింగ్ వాటర్ బౌల్స్ ఆన్ ద సైడ్ ఆఫ్ ద స్ట్రీట్స్" పేరుతో ఓ వినూత్న సేవా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రోడ్ల పక్కన మూగ జీవాలకు వేసవికాలంలో తాగునీరు అందించేందుకు నీటి తొట్టిలు ఏర్పాటు చేసి వాటిలో నీరు పోసారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్, బీఆర్ఎస్ నాయకులు పరమేష్, పవన్, శరణ్ గిరి, యాదగిరి, అరుణ్, రేవంత్ రెడ్డి, సూర్య పాల్గొన్నారు.

## నోటి దుర్వాసనకు డాబర్ ఆయుర్వేద చికిత్స

**ఖైరతాబాద్, మే 08 (జనంసాక్షి) :** నోటి దుర్వాస న ప్రధానంగా నోటిలో బ్యాక్టీరియా పేరుకుపోవడం వల్ల వస్తుందని పబ్లిక్ హెల్త్ డెంటిస్ట్రీ ప్రొఫెసర్ డాక్ట ర్ సోనియా దత్తా అన్నారు. గురువారం ఆమె మా ట్లాడుతూ హాలిటోసిస్ చిగుళ్ల వ్యాధి లేదా నోరు పొడిబారడం వంటి అంతర్లీన సమస్యకు సంకేతం అన్నారు. లవంగం, వేప, పుదీనా వంటి యాంటీ బాక్టీరియల్ లక్షణాలతో కూడిన డాబర్ రెడ్ పేస్ట్ దీర్ఘకాలిక తాజాదనాన్ని అందించడానికి ఈ సహ జ పదార్థాల శక్తిని ఉపయోగిస్తుందని అన్నారు. డాబర్ రెడ్ పేస్ట్‌కు ఐడిఎ సీల్ ఆఫ్ యాక్సెప్టెన్స్ లభించిందని పేర్కొన్నారు.